بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 19.07.2019 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల ఆసక్తికర, విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 19.07.2019 తేదీన -- మస్జిద్ బైతుల్ ఫుతూహ్ మోర్డన్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు కూడ బద్రి అనుచరుల గురించి ప్రస్తావించెదను. మొదటి అనుచరుని పేరు హజ్రత్ ఆమిర్ బిన్ సల్మా. వీరు బలీ తెగకు చెందినవారు. అందుకే వారిని ఆమిర్ బిన్ సల్మా బల్వీ అని కూడ అంటారు. హజ్రత్ ఆమిర్ అన్సార్‌కు ప్రతిపక్షముగా యుండిరి. హజ్రత్ ఆమిర్ బిన్ లస్మా బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొను అనుగ్రహము పొందిరి.

రెండవ అనుచరుని పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సురాఖ. వీరు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ తెగ అయిన ఖురైష్ వర్గము బనూ అదీకి చెందిన వారు. ఐదవ తరంలో రీహా అనే వ్యక్తి వద్ద హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సురాఖ వంశము హజ్రత్ ఉమర్‌తో కలువగా పదవ తరంలో కాబ్ అనే వ్యక్తి వద్ద నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో వీరి వంశ వృక్షము ఒకటగును.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సురాఖ తమ సోదరుడు అమర్‌తో కలిసి మక్కా నుండి మదీనాకు వలస వచ్చి, హజ్రత్ రఫాఅ బిన్ అబ్దుల్ ముస్జిర్ వద్ద నివాసముండిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సురాఖ హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో హిజ్రి 35వ సం॥లో మృతి చెందిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సురాఖ ఉల్లేఖించిరి. **తసహ్హరూ వలౌ బిల్ మాయి** అనగా మంచినీళ్లతో అయినా సరే సెహ్‌రీ చేయ్యండి. అనగా సెహ్‌రీ తప్పని సరి అని సూచించిరి.

మరో అనుచరుని పేరు హజ్రత్ మాలిక్ బిన్ అబూఖౌలా. హజ్రత్ మాలిక్ బిన్ అబూఖౌలా బనూఅజల్ తెగకు చెందినవారు. హజ్రత్ ఖౌలా తన ఇద్దరు సోదరులు హజ్రత్ హిలాల్, హజ్రత్ అబ్దుల్లాహ్‌తో కలిపి బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరు బనూ తమీమ్ తెగకు సంబంధించినవారు. వీరు హజ్రత్ అబూబకర్ ప్రచారము వలన ఇస్లాం స్వీకరించిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దారె అర్ఖమ్‌నకు రాక ముందే హజ్రత్ వాఖిద్ ఇస్లాం స్వీకరించిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. దారె అర్ఖమ్ గురించి సంక్షిప్తంగా కొన్ని విషయములు తెలుపుతాను. మక్కాలో ఒక ప్రచార కేంద్రము స్థాపించాలని, అక్కడ ముస్లిములు సమావేశమై, నమాజ్ మొదలగు విషయముల కొరకు రావలెనని, నిరభ్యంతరంగా తమ శిక్షణ కార్యక్రమాల గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మార్గదర్శనములు పొందవలెనని, ఇదే విధంగా ఇస్లాం ప్రచారము చేయవచ్చుననే ఆలోచన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కలిగినప్పుడు అందుకు కేంద్రముగా వుండే ఒక గృహము అవసరమొచ్చెను. కావున ఒక క్రొత్త ముస్లిం అర్ఖమ్ బిన్ అర్ఖమ్ ఇంటిని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇందుకు ఇష్టపడిరి. అనంతరం ముస్లిములు ఇక్కడే గుమికూడేవారు. ఇక్కడే నమాజులు సలుపేవారు. సత్యాన్వేషణ కొరకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిన వారికి ఇక్కడే ఇస్లాం గురించి సందేశమందించేవారు. కావున ఈ గృహానికి చరిత్రలో ప్రత్యేక గుర్తింపు లభించినది. దారుల్ ఇస్లాం (ఇస్లాం గృహము)గా ఖ్యాతి గడించినది. సుమారు మూడు సంవత్సరముల వరకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారె అర్ఖమ్‌లో కార్యకలాపాలు కొనసాగించిరి. దారె అర్ఖమ్‌లో ఇస్లాం స్వీకరించిన చివరి వ్యక్తి హజ్రత్ ఉమర్ అని చరిత్రకారులు పేర్కొనిరి. ఎందుకనగా వారు ఇస్లాం స్వీకరించడంతో ఇస్లాంకు చాలా శక్తి లభించినది. కావున వారు దారె అర్ఖమ్‌ను వీడి బహిరంగంగా ప్రచారము మొదలు పెట్టిరి. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హుతో కలిసి హజ్రత్ వాఖిద్ మక్కా నుండి మదీనాకు ప్రస్థానము చేసిరి. మదీనా చేరుకున్న తర్వాత వీరు హజ్రత్ రఫాఅ బిన్ అబ్దుల్ ముస్జిర్ గృహములో నివాసముండిరి. హజ్రత్ ఉమర్ ఖిలాఫత్

ఆరంభములో హ[జత్ వాఖిద్ మృతి చెందిరి.

ప్రస్తావించనున్న మరు అనుచరుని పేరు హ[జత్ నసర్ బిన్ హారిస్. వీరు అన్సార్ తెగలోని ఔస్ వంశమైన బనూ అబ్దె బిన్ రజ్జాఖ్‌కు చెందినవారు. వీరి తండ్రి పేరు హారిస్ బిన్ అబ్ద్, తల్లి పేరు సౌదహ్ బిన్తె సవాద్. హ[జత్ నసర్ బిన్ హారిస్ తండ్రి హారిస్ రజియల్లాహు అన్హు కూడ ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులగు సత్కారము పొందిరి. హ[జత్ నసర్ ఖాద్‌సియ యుద్ధములో అమరులైరి. హి[జి 14వ సం॥లో హ[జత్ ఉమర్ ఖిలాఫత్ హయాంలో ముస్లిములు ఈరానీయుల మధ్య ఖాద్‌సియా అను ప్రాంతములో నిర్ణయాత్మక యుద్ధము సంభవించినది. ఫలితంగా ఈరానీ ప్రభుత్వము ముస్లిముల హస్తగతమైనది.

మరో అనుచరుని పేరు హ[జత్ మాలిక్ బిన్ అమర్. వీరు బనూసులైమ్ తెగ అయిన బనూ హిజర్ వంశమునకు చెందినవారు. వీరి తండ్రి పేరు ఆమర్ బిన్ సమీద్. హ[జత్ మాలిక్ తమ ఇద్దరు సోదరులు హ[జత్ సఖఫ్ బిన్ అమర్, హ[జత్ ముద్లజ్ బిన్ అమర్‌తో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. హి[జి 12వ సం॥లో యమామ యుద్ధములో వీరు అమరులైరి.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హ[జత్ నూమాన్ బిన్ అస్ర్. వీరు అన్సార్ తెగ అయిన బలీకి చెందినవారు. హ[జత్ నూమాన్ బిన్ అస్ర్ బైఅతె అఖ్బా, బదర్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు యమామ యుద్ధములో అమరులైరి.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హ[జత్ అవైమ్ బిన్ సాయిదహ్. హ[జత్ అవైమ్ బిన్ సాయిద్ ఔస్ శాఖ అయిన బనూ అమర్ బిన్ ఔఫ్ తెగకు చెందినవారు. వీరు ప్రథమ, ద్వితీయ బైఅతె అఖ్బాలో పాల్గొనిరి. సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇట్లు వ్రాసి యున్నది. ప్రథమ బైఅతె అఖ్బా కంటే ముందు అన్సార్‌లోని ఒక బృందము నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించెను. వీరిలో హ[జత్ అవైమ్ బిన్ సాయిదహ్ కూడ పాల్గొనిరి. హ[జత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు నేను విన్నాను. అల్లాహ్ తఆలా దాసులలో అవైమ్ బిన్ సాయిదహ్ ఎంతో మంచి దాసుడు. అతడు యుద్ధ వీరులలో ఒకడు. మరో కథనము ప్రకారము **ఫీహి రిజాలున్ యుహిబ్బూన అన్ యతతహ్హరూ వల్లాహు యుహిబ్బుల్ ముతతహ్హిరీన్** సూక్తి అవతరించినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అవైమ్ బిన్ సాయిదహ్ ఎంతో మంచి దాసుడు. అతడు కూడ వీరిలో పరిగణింపబడును.

హ[జత్ అవైమ్ బిన్ సాయిదహ్ బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. ఆసిమ్ బిన్ సువైద్ ఇట్లు ఉల్లేఖించిరి. హ[జత్ అవైమ్ బిన్ సాయిదహ్ కుమార్తె ఉబైదహ్ ఇట్లు తెలిపినట్లు నేను విన్నాను. హ[జత్ అవైమ్ బిన్ సాయిదహ్ సమాధి వద్ద హ[జత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ నిలిచి వున్నప్పుడు ఇట్లనిరి. ఈ సమాధిలో వున్నటువంటి వ్యక్తి కంటే ఉత్తముడని ప్రపంచములో ఎవరు అనలేరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు నాటిన ప్రతి జెండా నీడన అవైమ్ యుండేవారు. హారిస్ బిన్ సువైద్ ఉహద్ యుద్ధములో హ[జత్ మజ్‌జర్ బిన్ జియాద్‌ను షహీద్ చేసెను. హ[జత్ మజ్‌జర్ బిన్ జియాద్ మూర్ఖత్వ కాలములో హారిస్ తండ్రి సువైద్‌ను హతమార్చెను. ఆంహ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చినప్పుడు హారిస్ మరియు ముజ్‌జర్ ఇద్దరు ఇస్లాంలో చేరిరి. కాని ముజ్‌జర్‌ను హతమార్చుటకు హారిస్ ఎల్లప్పుడు అవకాశము కొరకు ఎదురుచూస్తుండెను. తుదకు ఉహద్ యుద్ధములో అవకాశము దొరకగానే వారిని షహీద్ చేసిరి. కావున హారిస్‌ను హతమార్చాలని హ[జత్ అవైమ్‌ను ఆంహ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. హ[జత్ అవైమ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములోనే మృతి చెందిరి.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హ[జత్ నూమాన్ బిన్ సనాన్. వీరు అన్సార్ తెగ ఖ[జజ్ వంశము బనూ నూమాన్‌కు చెందినవారు. హ[జత్ నూమాన్ బిన్ సనాన్ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొను అవకాశము పొందిరి.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హ[జత్ అన్తరహ్ మౌలా సలీమ్. హ[జత్ అన్తరహ్ బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వీరు అమరులైరి. కాని మరో కథనము మేరకు హ[జత్ అన్తరహ్

సఫ్ఫైన్ యుద్ధములో అనగా హ|జత్ అలీ ఖిలాఫత్ హయాంలో హి|జి 37వ సంIIలో మృతి చెందిరి.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హ|జత్ నూమాన్ బిన్ అబ్దె అమర్. వీరు అన్సార్ తెగ ఖజ్రజ్ శాఖ అయిన బనూ దీనార్ బిన్ నజ్జార్‌కు చెందినవారు. హ|జత్ నూమాన్ బిన్ అబ్దె అమర్ బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. హ|జత్ నూమాన్ బిన్ అబ్దె అమర్ ఉహద్ యుద్దములో అమరులైరి. హ|జత్ జహాక్ మూడవ సోదరులు హ|జత్ నూమాన్. వీరి పేరు ఖత్బ. వీరు కూడ ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులగు భాగ్యము కలిగివుండిరి. బీరె మవూన సంఘటనలో హ|జత్ ఖత్బ అమరులైరి. ముహమ్మద్ బిన్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ దీనార్‌లోని ఒక మహిళ సమీపము నుండి వెళ్లిరి. ఆమె భర్త, సోదరుడు, తండ్రి ఉహద్ యుద్ధములో పాల్గొని, అందరు అమరులైరి. వారి గురించి ఆమెను ఓదార్చగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా వున్నారని ఆమె అడిగెను. ఓ తల్లి! వారు మంచిగానే వున్నారు. నువ్వు ఆశించుచున్నట్లే వారు క్షేమంగానే వున్నారు. అల్‌హందులిల్లాహ్. అని తెలుపబడగా నాకు చూపండి! నేను వారిని చూడదలచితినని ఆమె వేడుకొనెను. అప్పుడు ఆ మహిళకు దూరము నుండే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపబడిరి. ఆంహ|జత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆమె చూచిన తర్వాత వారు క్షేమంగా యున్నచో ప్రతి బాధ భరించదగ్గదే అని అనెను. మరో కథనములో ఆమె కుమారుడు కూడ అమరులైనట్లు తెలుస్తున్నది. ఆ మహిళ పేరు సమీరహ్ బిన్తె ఖైస్. హ|జత్ నూమాన్ బిన్ అబ్దె అమర్ ఆమె కుమారులే.

హ|జత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఒక సందర్భమున ఈ సంఘటనను ఇట్లు ప్రస్తావించిరి. ఈ సంఘటనను నేను కూడ ఇక్కడ అనేక సార్లు తెలిపినాను. కాని ఈ సంఘటనను గుర్తుంచుకొనుటకు ఇది ప్రతి సమావేశములో వినిపించదగ్గది. హ|జత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఇదెంతటి అద్భుతమైన ఉదాహరణ అనగా ప్రపంచ చరిత్ర దీనికి పోటీగా ఎటువంటి సామెతను చూపలేదు. ఇటువంటి వారి గురించి **మిన్‌హుమ్ మన్ ఖజా నహ్‌బహు** అని చెప్పకపోయినచో ప్రపంచములో మరే జాతి గురించి ఈ పదములు చెప్పవచ్చును? హ|జత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. నేను ఈ స్త్రీ సంఘటనను చదివినప్పుడల్లా నా మనసు ఆమె గౌరవము, మర్యాదతో నిండిపోతుంది. ఈ పవిత్ర స్త్రీకి తాకి నా కనులకు రుద్దుకోవాలని నేను భావిస్తాను. ఆమె నా ప్రియుని ప్రేమలో ఒక సాటిలేని గుర్తుండిపోయే ఉదాహరణను నెలకొల్పెను.

మరల వారిట్లనిరి. ఆంహ|జత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల మనసులలో ఎటువంటి ప్రేమను నెలకొల్పిరనగా వారికి బదులు మరే విషయమును వారు పట్టించుకునే వారే కాదు. వారు అల్లాహ్ తఆలాకు ప్రియులైనందుకే వారితో ఇటువంటి ప్రేమ కలిగివుండిరి. ఆంహ|జత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తఆలాకు ప్రియులైనందుకే వారు సల్లల్లాహు అలైహి వసల్లంలో ప్రేమ యుండెను. మరల వారిట్లనిరి. వారు అల్లాహ్ తఆలా ప్రేమికులు. అల్లాహ్ తఆలా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించు చున్నందున అనుచరులు వారిని అభిమానించేవారు. అనంతరం ఆ మహిళ సంఘటనను కూడ వారు వివరించుచు ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఆంహ|జత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ప్రజలలో పుట్టించిన అభిమానము ఇట్లుండెను. అయినను వారు అన్ని విషయాలలో అల్లాహ్ తఆలాకు ప్రాధాన్యతనిచ్చేవారు. ఇటువంటి దైవ ఏకత్వమే వారిని ప్రపంచములో ప్రతి చోట విజయులుగా నిలిపెను. అల్లాహ్ తఆలాకు బదులుగా వారు తల్లిదండ్రులను లెక్క చేయకపోయేవారు. సోదరులు, సోదరీమణులను, భార్యలను సైతం లెక్క చేయకపోయేవారు. అల్లాహ్ తఆలా తమతో రాజీ పడాలనే ఏకైక విషయము వారి దృష్టిలో యుండెడిది. అందుకే అల్లాహ్ తఆలా వారి గురించి రజియల్లాహు అన్‌హుమ్ అని తెలిపెను. వారిట్లనిరి. తర్వాత ముస్లిముల పరిస్థితి ఇట్లు లేకుండెను. విశ్వాసపరంగా వారి మెదడ్లో అల్లాహ్ తఆలా గురించి ఆలోచన కలదు. అనగా మేము అల్లాహ్ తఆలాను విశ్వసించుచున్నామని వారు భావిస్తున్నారు. దైవ ఏకత్వమును నమ్ముచున్నారు కాని మనసులో లేదు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గురించి వారి ముందు ప్రస్తావన రాగానే వారి హృదయములో ప్రేమ వైర్లు కలదులుతాయి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చిరంజీవుల ప్రస్తావనలో కూడ వైర్లు కదులుతాయి. షీఅ, సున్నీ అందరు ఆంహ|జత్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి సంతానము ప్రస్తావన రాగానే భావోద్వేగానికి గురగుతారు. కాని అల్లాహ్ తఆలా

ప్రస్తావన రాగానే ముస్లిముల వైర్లు కదులవు. వాస్తవానికి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం లాంటి వరము మనకు అల్లాహ్ తఆలాయే అందించెను. కావున అల్లాహ్ తఆలా నామము వచ్చినప్పుడు కూడ మన హృదయములో ఇటువంటి భావోద్వేగమే పుట్టవలెను. ఎందుకనగా నిజమైన అభివృద్ధి అల్లాహ్ తఆలా ప్రేమ వల్లనే కలుగును. దైవ ఏకత్వమును పాటించడంతోనే ప్రగతి లభించును. కావున ఈ ప్రాథమిక సూత్రమును మనలోని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవలెను. అల్లాహ్ తఆలా మనందరికి అల్లాహ్ తఆలా, ప్రవక్త నిజమైన అభిమానము పట్ల సరియైన అవగాహన కలిగించుగాక!

ఇప్పుడు నేను కొందరు మృతుల గురించి ప్రస్తావించెదను. వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును. మొదటి జానా గౌ॥ మౌదూద్ అహ్మద్ ఖాన్ గారు అమీర్ జిల్లా కరాచిది. వీరు నవాబ్ మస్వూద్ అహ్మద్ ఖాన్ గారి కుమారులు. 14 జూలై తేదీన 78 సం॥ల వయసులో మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. 12 ఏప్రిల్ 1941 తేదీన ఖాదియాన్‌లో గౌ॥ మస్వూద్ అహ్మద్ ఖాన్ రాకుమారి తయ్యిబహ్ సిద్దీఖ దంపతులకు వీరు జన్మించిరి. హ్రజత్ నవాబ్ ముబారక బేగం హ్రజత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారి మనువడు. (కుమారుని కుమారుడు) హ్రజత్ డా॥ మీర్ ముహమ్మద్ ఇస్మాయీల్ గారి మనుమడు. (కుమార్తె కుమారుడు). భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తెను వెనుక వీడిరి. చాలా సాధారణ స్వభావికులు. సద్గుణములు, సానుభూతి, నిరాడంబరత, సహాయ అలవాట్లు కలిగివుండిరి. వారి కమారులు ఇట్లనిరి. వారంలో ఒక రోజు తప్పక వర్తమాన ఖలీఫాకు ఉత్తరము వ్రాయాలని నాకు, నా సోదరికి, ఇతర పిల్లలకు సూచించేవారు. వారి భార్య ఇట్లనిరి. చందాలు క్రమం తప్పకుండా చెల్లించేవారు. వారి కుమార్తె ఇట్లనిరి. అల్లాహ్ తఆలాపై నమ్మకము, ఖిలాఫత్ పట్ల విశ్వసనీయత, వర్తమాన ఖలీఫా విధేయత గురించి ఒక గొప్ప ఆదర్శంగా మా తండ్రి నిలిచి, దానిని పాటించాలని మమ్ములను ఆదేశించిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేను నాజిర్ ఆలాగా నియమించబడినప్పుడు కూడ చాలా నిరాడంబరతతో వారు వ్యవస్థను గౌరవించుచు అన్ని విధాలా నాకు సహకరించి, మర్యాదపూర్వకంగా వ్యవహరించిరి. అల్లాహ్ తఆలా వారిని కరుణించి క్షమించుగాక! వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి సత్కార్యములను వారి పిల్లలు కూడ కొనసాగింతురు గాక!

రెండవ జనాజ ఖలీఫా అబ్దుల్ అజీజ్ నాయిబ్ అమీర్ జమాఅత్ కెనడా గారిది. 9 జూలై తేదీన గుండె ఆగిపోవడంతో 84 సం॥ల వయసులో మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అందరితో కలిసి మెలిసి వుండేవారు. అందరు వారిని అభిమానించేవారు. విషయములను అర్థము చేసుకొని సరియైన అభిప్రాయము తెలుపుటలో దిట్ట. పుణ్యాత్ములు, వినమ్రులు, విశ్వసనీయులు. ఆరోగ్యము సహకరించకపోయినా తమకు అప్పగించిన పనులను చివరి సమయము వరకు చాలా ధైర్యముతో నిర్వర్తించిరి. ఖిలాఫత్‌తో ప్రగాఢ అభిమానము, విశ్వాసము కలిగి వుండిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము మూసీగా వుండిరి. అల్లాహ్ తఆలా వారిని క్షమించి కరుణించుగాక! వారి కుటుంబీకులకు సహనము, ధైర్యము ప్రసాదించుగాక! వారి పుణ్యములను వారి పిల్లలు కొనసాగింతురు గాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.......................................................................

.......................................................................

.......................................................................